# నేటి నుంచి కోరుకొండలో నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు



**కోరుకొండ-నవభూమి** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ శ్రీలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఆది వారం సాయంత్రం నుంచి ప్రారంభం కా నున్నాయి. పాల్గుణశుద్ధ దశమి ఆదివారం సాయంత్రం అంకురార్పణ, ధ్వజారోహణతో కార్యక్రమాలు వైకానస ఆగమనం ప్రకారం ప్రారంభమవుతాయి. ఈనెల 10 వ తేదీ సోమవారం ఒంటి గంటకు రథోత్సవం, రాత్రి 9 గంటలకు కల్యాణ మహోత్సవం. 11వ తేదీ మంగళవారం రాత్రి గరుడ వాహనంసేవ, 12వ తేదీ బుధవారం రాత్రి 7గంటలకు స్వామివారి సదస్యం, రాత్రి 9 గంటలకు హనుమద్వాహనంపై గ్రామోత్సవం, 13తేదీ గురువారం రాత్రి 8 గంటలకు గజవాహనంపై స్వామివారి గ్రామోత్సవం, శ్రీరంగరాజ స్వామి ఆలయంలో రాత్రి 8 గంటలకు రంగనాథ స్వామి కల్యాణం, 14వ తేదీ శుక్రవారం దేవుని కోనేరు వద్ద చక్రతీర్థం, సాయంత్రం ధ్వజ అవరోహణ, అద్దాల సేవ, ఊంజల సే వ, రాత్రి 9గంటలకు శేషవాహనంపై గ్రామోత్సవం, 15వ తేదీ శనివారం రాత్రి స్వామి వారికి శ్రీపుష్పయాగం నిర్వహిస్తారు. రాష్ట్రం నలుమూలల నుంచి కాకుండా ఇతర రా ష్ట్రాల నుంచి తీర్థానికి భక్తులు తరలి వస్తారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. అన్నవరం దేవస్థానం దత్తత ఆలయంగా ఉన్న నరసింహ స్వా మి మహోత్సవాలను కనుల పండువగా నిర్వహించాలని అన్న వరం ఆలయ వ్యవ స్థాపక కుటుంబీకుడు ఐవీ రోహిత్ అధికారులకు సూచించారు. రం గరాజభట్టర్ స్వీయ పర్యవేక్షణలో వైఖానస ఆగమబ్రహ్మ పాణింగపల్లి పవనకుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో అనువంశిక అర్చకస్వాములు ఉత్సవాలు నిర్వహిస్తారు.

## కొల్లేరు సంఘం నాయకుడు బిసినేత మోరు రామరాజుకు కొటక్ మహేంద్ర కంపెనీ ఘన సన్మానం









**దెందులూరు మార్చి 9 నవభూమి** :దెందులూరు నియోజకవర్గం కొల్లేరు లంక గ్రామాల సీనియర్ నాయకులు బీసీ సంఘం ముఖ్య నాయకులు మోరు రామరాజును కోటక్ మహేంద్ర కంపెనీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. 67 సంవత్సరాల వయసులో కూడా అత్యంత క్రమశిక్షణతో మంచి వాక్ చాతుర్యం తో సీనియర్ సిటిజెన్ గా ఉండి కూడా నేటికీ కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలందరికీ మంచి జరగాలని నిత్యం కోరుకుంటూ కొల్లేరు ప్రజల అభివృద్ధి సంక్షేమానికి విశేషమైన కృషి చేస్తూ ప్రసిద్ధిగాంచిన కొల్లేరు సంఘం ముఖ్య నాయకులు మోరు రామరాజును కొటక్ మహీంద్రా కంపెనీ ప్రతినిధులు శాలువా దండతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు.

## నేడు పెద్దింట్లమ్మ వారికి బోనాలు సమర్పణ

### అమ్మవారికి బోనాలు సమర్పించుకోనున్న వేలాదిమంది మహిళలు

### కొల్లేరుకు అతివృష్టి,అనావృష్టి రాకుండా పెద్దింట్లమ్మ అమ్మవారికి బోనాలు సమర్పణ



**దెందులూరు మార్చి 9 నవభూమి** :కొల్లేరు లంక గ్రామాల్లోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా ప్రకృతి వైపరీత్యాలు లేకుండా అతివృష్టి అనావృష్టి కలగకుండా ప్రజలందరిని చల్లగా చూడు తల్లి అని లక్ష మంది వరకు కొల్లేటికోటలోని అమ్మలకే అమ్మ పెద్దింట్లమ్మ తల్లికి కొల్లేరు ఆడపడుచులు. అన్ని లంక గ్రామాల నుండి ఆడపడుచులు అందరూ తమ శిరసుపై బోనాలు ఎత్తుకొని భక్తిశ్రద్ధలతో బ్యాండు సన్నాయిలతో అమ్మవారికి బోనాలు సమర్పిస్తారని పైడిచింతపాడు గ్రామానికి చెందిన టిడిపి దెందులూరు నియోజకవర్గ మహిళా నాయకురాలు. కొల్లేటి వారి ఆడపడుచు ప్రజా సంక్షేమ సమితి చైర్ పర్సన్ ముంగర ఉమాదేవి అన్నారు. సోమవారం ఉదయం నుండి కొల్లేటికోటలోని శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారికి భారీ ఎత్తున భక్తులు ఆడపడుచులు లక్ష మంది వరకు శిరసుపై బోనాలు ఎత్తుకుని మంగళ వాయిద్యాలతో బ్యాండు సన్నాయిలతో ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మలకే అమ్మా ఆయన శ్రీ పెద్దింట్లమ్మ ఉత్సవాలు సందర్భంగా సోమవారం అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి గర్భగుడిలో బోనాలను సమర్పించి కొల్లేరు గ్రామాల ప్రజలందరూ చల్లగా ఉండాలని పెద్దింట్లమ్మను మొక్కుకుని మొక్కులు తీర్చుకుంటారని అమ్మవారిని దర్శించుకుంటారని టిడిపి మహిళా నాయకురాలు ప్రజా సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి తెలిపారు.

## అందరికీ అందుబాటులో "వారాహి ట్రెండి డిజైన్స్ షోరూం"

### వారాహి ట్రెండి డిజైన్స్‌లో సరసమైన ధరలకే "మెన్స్ వేర్"

### ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి









**నెల్లూరు,మర్చి9,(నవ భూమి)**:నెల్లూరు నగరంలోని ఫతెఖాన్ పేట మెయిన్ రోడ్డులో నూతన వారాహి ట్రెండి డిజైన్స్ షోరూం ప్రారంభానికి వారాహి ట్రెండి డిజైన్స్ షోరూం అధినేత బండి వెంకటేష్,బాలకృష్ణ,బాబ్జి, రమణయ్య, మంగమ్మ,బంధుమిత్రులతో కలిసి వారాహి ట్రెండి డిజైన్స్ షోరూంని అట్టహసంగా ప్రారంభించారు.షోరూం ప్రారంభం ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారాహి ట్రెండి డిజైన్స్ షోరూం అధినేత బండి వెంకటేష్ మాట్లాడుతూ నెల్లూరు నగర ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా ఫతేఖాన్ పేట మెయిన్ రోడ్లో వారాహి ట్రెండి డిజైన్స్ షోరూని ప్రారంభించామన్నారు.వారాహి ట్రెండి డిజైన్స్ షోరూం ప్రారంభానికి విచ్చేసిన ప్రతిఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ షోరూంలో అన్ని బ్రాండెడ్ కంపెనీల షర్ట్స్,టీ షర్ట్స్,జీన్స్,కాటన్ ప్యాంట్స్ లతో పాటు వాచీలు,షూస్,మెన్స్ వేర్ కి సంబంధించిన అన్ని అందుబాటులో ఉన్నాయన్నారు.సరసమైన ధరకే మెన్స్ వేర్ అని అందిస్తున్నామని.. ఈ షోరూం ని సందర్శించి.. ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు,తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రత్నాపురం పెద్దింట్లమ్మ జాతర ఉత్సవం

◆ వేలాదిమందికి పెద్దింట్లమ్మ ఆలయం వద్ద పెద్ద ఎత్తున వేట మాంసంతో భారీ అన్నదానం





**దెందులూరు మార్చి 9 నవభూమి** :దెందులూరు నియోజకవర్గం ఉంగుటూరు భీమడోలు నియోజకవర్గ పరిధిలోని కోరుకొల్లు గ్రామపంచాయతీ పరిధిలోని రత్నాపురంలో శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఆదివారం పెద్దింట్లమ్మ ఉత్సవ మహోత్సవాలు నిర్వహించారు. గుండుగోలను రత్నాపురం గ్రామాలకు చెందిన ప్రముఖులు ఆలయ కమిటీ సభ్యులు వేగ్నేశ శ్రీనివాసరాజు (సర్రాజు శ్రీనివాసరాజు). సాగిరాజు సత్యనారాయణ రాజు. కొలనవాడ శ్రీనివాసరాజు. వేగ్నేశ వెంకటపతి రాజు. చేచెర్ల కేశవరాజు. కోసూరి బాలరాజు తోపాటు పలువుర కమిటీ సభ్యులు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తుల సహకారంతో రత్నాపురంలోని శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి జాతర సందర్భంగా వేలాదిమందికి ఆలయ ఆవరణలో వేటమాంసంతో భారీ విందు అన్నదానాన్ని నిర్వహించారు గుండుగోలను పోతునూరు భోగాపురం ఆగడాలంక. చెట్టున్నపాడు. సీతంపేట .కొమురేపల్లి భీమడోలు తో పాటు శివారు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పెద్దింట్లమ్మ తల్లిని దర్శించుకుని భార్య అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసి అన్న సంతర్పణ ప్రసాదం అందజేశారు భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఏలూరు ఎంపీ ,ఎమ్మెల్యే

◆ శ్రీ పుట్టా మహేష్ యాదవ్, దెందులూరు శ్రీ చింతమనేని ప్రభాకర్ ◆ కొల్లేరు ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా

◆ కోటి రూపాయల ప్రభుత్వ నిధులతో గుడివాకలంక గ్రామ ప్రజల కరెంట్ కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్





**దెందులూరు మార్చి 9 నవభూమి** :కొల్లేరు ప్రజలు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదనీ, వారికి అన్ని విధాల కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ . దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దెందులూరు నియోజక వర్గం పరిధిలోని ఏలూరు రూరల్ మండలంలో ఆదివారం ఉదయం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర పర్యటించి పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు.గుడివాక లంక గ్రామంలో ఇప్పటి వరకు ఉన్న 5మెగా వాట్ల ట్రాన్స్ఫార్మర్ వల్ల ప్రజల అవసరం మేరకు విద్యుత్ నీ అందించలేక పోవటం వల్ల, విద్యుత్ సరఫరాలో నిత్యం ఎదురవుతున్న సమస్యలతో సుదీర్ఘ కాలంగా అక్కడి ప్రజలు కరెంట్ కష్టాలు ఎదుర్కొంటున్నారు. అయితే దెందులూరు ఎమ్మెల్యేగా చింతమనేని ప్రభాకర్ అధికారంలోకి వచ్చిన తర్వాత తమ లంక గ్రామాల ప్రజల సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి వివరించగా సత్వరమే చర్యలు చేపడతామని వారికి భరోసా ఇచ్చారు. ఇచ్చిన హామీని నెరవేరుస్తూ విద్యుత్ శాఖ ఉన్నత అధికారులతో తగిన చర్యలు తీసుకునే లాగా వారికి తగిన సూచనలు జారీ చేసి గుడివాకలంక గ్రామంలో 8 మెగావాట్ల ట్రాన్స్ఫార్మర్ ను దాదాపు కోటి రూపాయల ప్రభుత్వ నిధులను వెచ్చించి ఈరోజు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నూతనంగా ఏర్పాటు చేసిన ఎనిమిది మెగావాట్ల ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించి లంక గ్రామాల ప్రజల కరెంట్ కష్టాలను తీర్చారు-లిదాతృత్వం చాటిన నెక్స్ జెన్ సుబ్రమణ్యం స్థానిక కాట్లంపూడి, తిమ్మారావు గూడెం గ్రామాల ప్రజల త్రాగునీటి కష్టాలను తీర్చడానికి నెక్స్ట్ జెన్ కంపెనీ అధినేత అయిన అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం సహకారంతో దాదాపు రూ.30 లక్షల రూపాయలను వెచ్చించి నిర్మించిన రెండు వాటర్ ప్లాంట్లను ఎంపీ పుట్టా మహేష్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్లు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. అదేవిధంగా బాబు ఖాన్ గూడెంలో 9 లక్షల రూపాయలతో స్థానిక ఆలయం వద్ద నిర్మించిన ప్రహరీ గోడ శిలాఫలకాన్ని ఆవిష్కరించగా, మరో 14 లక్షల రూపాయలు వెచ్చించి జాలిపూడి గ్రామంలో రజకుల కాలనీలో నిర్మించిన కళ్యాణ మండపాన్ని కూడా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, నెక్స్ట్ జెన్ అధినేత అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం తో కలిసి ప్రారంభించారు. దాదాపు రూ.50 లక్షల రూపాయలు పైగా వెచ్చించి ఏలూరు రూరల్ మండల ప్రజలకు సేవలు అందించిన నెక్స్ట్ జెన్ అధినేత



అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం ని ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సహా పలువురు కూటమి నాయకులు , గ్రామ ప్రజలు సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు మాట్లాడుతూ గుడివాక,లంక గ్రామ ప్రజల కరెంటు కష్టాలను తీర్చడం కోసం కోటి రూపాయల నిధులను వెచ్చించి ఎనిమిది మెగావాట్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా తాజా పరిస్థితుల వల్ల కొల్లేరులో నెలకొన్నటువంటి సమస్యల వల్ల ఏ ఒక్క కొల్లేరు ప్రజలు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కొల్లేరు సమస్యపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, అన్ని విధాల కొల్లేరులోని ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎవరు ఆందోళన అధైర్య పడాల్సిన అవసరం లేదని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ కొల్లేరు ప్రజలకు భరోసా ఇచ్చారు."ఈ కార్యక్రమంలో ఏలూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు నంబూరి నాగరాజు, సీనియర్ నాయకులు నేతల రవి, సైదు సత్యనారాయణ. టిడిపి మహిళా నాయకురాలు పైడి చింతపాడు గ్రామానికి చెందిన ముంగర ఉమాదేవి. నెక్స్ట్ జెన్ సిబ్బంది సహా పలువురు కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో సిపిఎండబ్ల్యూప సేవలు ప్రశంసనీయం

◆ నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు,ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్

◆ ఘనంగా పారా మెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ 8వ వార్షికోత్సవం











**నెల్లూరు,మర్చి 9,(నవభూమి)**:గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న.. గ్రామీణ వైద్యుల సేవలు ప్రశంసనీయమని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు,ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ కొనియాడారు. నెల్లూరు నగరంలోని అభిరామ్ హెూటల్ నందు కమ్యూనిటీ పారామెడిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 8వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు,ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఖాజామియ్యా సభా అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ కొన్నేళ్ల కిందట గ్రామాల్లో ఎటువంటి మెరుగైన సౌకర్యాలు లేని సమయంలో వీరు గ్రామాల్లో వైద్య సేవలు అందించారని తెలిపారు.2017లో గ్రామీణ వైద్య సేవకులుగా ఒక ప్రణాళికబద్ధంగా గుర్తింపు ఇవ్వాలన్న ఆలోచనతో టిడిపి ప్రభుత్వం జీవోను విడుదల చేసిందని తెలిపారు.జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలోపే గుర్తింపు ఇస్తానని చెప్పి మాట తప్పి టిడిపి ప్రభుత్వం ఇచ్చిన జీవోను విస్మరించిందని అన్నారు.గ్రామీణ వైద్య సేవకులుగా గుర్తింపు ఇవ్వాలని వీరు కోరుతున్నారని తెలిపారు.వీరు చేస్తున్న సేవలకు గుర్తింపు ఇవ్వాలన్నా చట్టబద్ధత తేవాలన్నా ఒక ప్రణాళిక అవసరమని అన్నారు.ఏ ప్రతిపాదికన వీళ్ళకి గుర్తింపు ఇవ్వాలో వీరినే ప్రణాళిక రూపొందించమని అడిగామని అన్నారు.తద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి వీరికి గుర్తింపు తెచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో డా సిరాజ్,భాను కిరణ్,చాన్ బాషా,ఖాజా మొహిద్దిన్, గ్రామీణ వైద్యులు,తదితరులు పాల్గొన్నారు.

## కొల్లేటి పెద్దింట్లమ్మకు 9వ రోజు ప్రత్యేక పూలతో అలంకరణ

### సంతాన లక్ష్మి అవతారంలో పెద్దింట్లమ్మ తల్లి అమ్మవారు

### అమ్మవారికి నీరాజనాలు.. పలు రకాల మంత్ర పులచే విశేష పూజలు



**దెందులూరు మార్చి9 నవభూమి:** కొల్లేటి లంక గ్రామాలను కాపాడుతున్న గ్రామ దేవత కైకలూరు మండలం కొల్లేటికోటలో వెలసిన చల్లని తల్లిగా సంతాన లక్ష్మిగా పేరుపొందిన పెద్దింట్లమ్మగా కొంగు బంగారంగా, కోరికలు తీర్చే కల్పవల్లిగా కొల్లేటికోటలో వేంచేసి ఉన్న శ్రీ పెద్దింటి అమ్మవారి జాతర మహోత్సవాలు భక్తుల సందడితో అంబరాన్ని అంటాయి. ఆదివారం 9వ రోజు అమ్మవారిని వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. పెద్దింట్లమ్మ తల్లి ఆలయ కార్య నిర్వహణ అధికారి (ఈవో)కూచిపూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉదయం 5 గంటల నుండి శ్రీ అమ్మవారికి నూతన వస్త్రాలంకరణ మరియు పలు రకాల పూలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. మావరణ పూజ, షష్ఠావరణ కళా శార్చన, పుష్పాలంకరణ ధూప సేవ,బాల భోగం, నీరాజనం, మంత్రపుష్పము అనంతరం ఉచిత ప్రసాదం వితరణ మంత్ర పుష్పములు వంటి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు అమ్మవారికి నిర్వహించారు. ఆలయ కమిటీ వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలను పెద్దింట్లలమ్మ ఆలయ కమిటీ సభ్యులతో పాటు ఆలయ ఈవో కూచిపూడి శ్రీనివాస్ అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. భక్తులకు త్రాగునీరు ఇబ్బందులు లేకుండా అమ్మవారి దర్శనం అయ్యే విధంగా అన్ని జాగ్రత్తలు ఏర్పాటు చేసింది పెద్దింట్లమ్మ ఆలయ కమిటీ ఈవో కూచిపూడి శ్రీనివాసరావు దగ్గరుండి ఉత్సవ పనులను పర్యవేక్షిస్తున్నారు. నేడు సోమవారం అమ్మవారికి కొల్లేరు లంక గ్రామాల నుండి పెద్ద ఎత్తున బోనాలను సమర్పిస్తారని ఆలయ ఈవో కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



**అనంతపురం, మార్చి 09 : నవభూమి** :ఈనెల 10వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రహదారికి నిర్మాణానికి ఎమ్మెల్యే ఆనందరావు హామీ



**ఉప్పలగుప్తం (నవభూమి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం గ్రామపంచాయతీ పరిధి కామరాజుపేట గత ప్రభుత్వం మంజూరైన రోడ్డు మధ్యలో ఆగిపోవడం వల్ల ఆ గ్రామం నుంచి విద్యార్థులు స్కూల్ కి వెళ్లడానికి గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారని ఆదివారం గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో అమలాపురం శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు కలిసి వినత పత్రం సమర్పించారు అలాగే వచ్చే నెల ఏప్రియల్ 14 ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి మహోత్సవానికి రావాలని ఎమ్మెల్యే ఆనందరావు గ్రామ పెద్దలు ఆహ్వానం పలికారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నామాడి నాగేశ్వరరావు, సెక్రెటరీ అయితా బత్తుల బాబులు, ఎంపీటీసీ సభ్యులు తాళ్ల లలిత రవి, వార్డు సభ్యులకు ధోనిపాటికవెంకట రామకృష్ణ, ధోనిపాటి శ్రీనివాసరావు, జనిపల్లి నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దళిత రత్న ముద్దుబిడ్డ 5వర్ధంతి



**అమలాపురం-నవభూమి** :అమలాపురం మండలం సాకుర్రు గ్రామంలో దళితరత్న పొలమూరి బాలకృష్ణ ఐదవ వర్ధంతి సందర్భంగా బాలకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన. మాజీ ఎంపీపీ పొలమూరి నీనా పద్మజ ధర్మపాల్. మాజీ స్టీల్ ప్లాంట్ మేనేజర్ పి రమేష్ బాబు. టీడీపీ బూత్ కన్వీనర్ ముత్తాబత్తుల రమణ. మాజీ రైల్వే బి సత్యనారాయణ.లైఫ్ ఇన్సూరెన్స్ జి సత్యనారాయణ. పొలమూరి రమేష్. ఎన్ వెంకటేశ్వరరావు.పిసుబ్బారావు. పి బూటాషింగ్. సిహెచ్ వెంకటేశ్వరరావు.పంచాయతీ మెంబర్ పి రాజు.ఎన్ బుల్లియ్య.పి ఆనందకుమార్.పి అర్జునరావు. పి సత్యనారాయణ. పి మధు. బి రాజు. పి సురేష్. పి రత్నకుమార్. పి దుర్గ. బి శ్రీను. ఎన్ పెద్ద. ఎన్ రామకృష్ణ. పి రమేష్..బాలకృష్ణ చేసిన సేవలు మరువలేనిదని. దళితుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్లిన గొప్ప నాయకులు బాలకృష్ణ గారని పలువురు తెలిపారు.

## జూన్‌లో కార్పొరేషన్ ఎన్నికలు



**రాజమహేంద్రవరం-నవభూమి** రాష్ట్రవ్యాప్తంగా మునిసిపాలిటీల్లో వసూలు చేసే పన్నులు ఎక్కడికక్కడ వినియోగించుకునే విధానం ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం ఆయన టౌన్ ప్లానింగ్, రుడా, రెవెన్యూ విభాగాల అధికారులతో సమీక్షించారు. మునిసిపాలిటీలకు వచ్చే ఆదాయాన్ని వాటికే చెందేలా సీఎం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం ద్వారా మునిసిపాలిటీ ,రుడా పరిధిలో భవనాలు, లేఅవుట్లకు అనుమతులు త్వరితగతిన జారీ చేస్తామన్నారు.ఐదు అంతస్తులు, 15 మీటర్ల ఎత్తులో నిర్మించే భవనాలకు స్వీయ ధ్రువీకరణ ద్వారా అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అనుమతులన్నీ చాలా సులభతరం చేశామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో వేల కోట్ల టీడీఆర్ స్కామ్ జరిగిందన్నారు. దీనిపై విచారణ జరుగుతుందన్నారు.విశాఖపట్నంలో విజిలెన్స్, సీఐడీ లకు అప్పగించారని చెప్పారు. గోదావరి పుష్కరాలరు 29 నెలల సమయం ఉందని దీనికి సీఎం చంద్రబాబు ప్లాన్ చేస్తున్నారని చెప్పారు. త్వరలో పుష్కరాలపై సమావేశం నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో వేస్ట్ నుంచి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను 2014-19లో ప్లాన్ చేశామని అటుపై వచ్చిన వైసీపీ నిర్వీర్యం చేసిందని చెప్పారు. ఇప్పుడు మళ్లీ దృష్టి సా రించామన్నారు. ఒక్కో ప్లాంట్‌కు రూ.350 కోట్ల నుంచి రూ. 400 కోట్లతో ఖర్చవుతుందన్నారు. రాజమహేంద్రవరం-కాకినాడ, నెల్లూరు -తిరుపతి మధ్యలో, రాయలసీమలోను

## 13వ తేదీ నుండి శ్రీ జనార్ధన స్వామి శ్రీదేవి,భూదేవి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం

### సోమవరపుపాడులో శ్రీ జనార్ధన స్వామి కళ్యాణ మహోత్సవం





**దెందులూరు మార్చి 9 నవభూమి** :దెందులూరు మండలం సోమవరపు పాడు గ్రామంలోని శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం 13వ తేదీ నుండి 17 వ తేదీ వరకు అంగరంగ వైభవంగా కనుల పండుగగా నిర్వహిస్తున్నామని శ్రీ జనార్ధన స్వామి ఆలయ కమిటీ చైర్మన్. గోపన పాలెం గ్రామ ప్రముఖులు చలసాని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని ప్రముఖ సిద్ధాంతి బ్రహ్మశ్రీ ఎల్ ఎస్ వి శాస్త్రి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వి గోపాలకృష్ణ అధ్యక్షతన శ్రీ జనార్ధన స్వామి దేవస్థానంలో కళ్యాణ మహోత్సవాన్ని ఐదు రోజులు పాటు అత్యంత వైభవంగా నెరవేస్తున్నామని ఆలయ నిర్వహకులు చలసాని శ్రీధర్ బాబు తెలిపారు. 17వ తేదీ ఉత్సవాల ఆఖరి రోజున భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సోమవరపుపాడు శ్రీ జనార్ధన స్వామి దేవస్థానం ధర్మకర్త చలసాని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ ఐదు రోజులపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు భజనలు. కోలాటం తదితర కార్యక్రమాలను భక్తి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని శ్రీ జనార్ధన స్వామి దేవస్థాన ధర్మకర్త చలసాని శ్రీధర్ బాబు దంపతులు తెలిపారు.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ గురుసుబ్బారూడ స్వామి రథోత్సవం



**కోసిగి.మార్చి9(నవభూమి)** మండల కేంద్రమైన కోసిగి లోని రంగప్ప కొండ వద్ద వెలసిన శ్రీశ్రీశ్రీ గురుసుబ్బరూడ స్వామి 65 వ రథోత్సవం ఆదివారంనాడు వేలాదిగా తరలి వచ్చిన భక్త జన హర్షధ్వనుల మధ్య అంగరంగవైభవంగా జరిగింది.ఈ సందర్భంగా ఉదయం నుండే భక్తులు బారులు తీరి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు.అలాగే ఆలయంలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి కి శ్రీశ్రీశ్రీ గురుసుబ్బరుడా స్వామికి పంచా మృతాభిషేకం తోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు..సాయంత్రం వేళల్లో పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్త జన హర్షధ్వనుల మధ్య స్వామి వారి రథమును స్వామి వారి సన్నిధి వరకు లాగి యదస్తానంలో ఉంచారు.రథోత్సవం కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. భక్తులందరికి అన్నదాన కార్యక్రమము కూడా నిర్వహించారు.రథోత్సవ కార్యక్రమం భక్తులు మరియు దేవాలయం కార్యదర్శులు మఠం చంద్రయ్య, బొంబాయి దయ ఆధ్వర్యంలో జరిగింది అలాగే బొంబాయి దయ వారి కుటింబికులు వారి తల్లిదండ్రులకు కోసిగిలో కట్టిన దేవాలయంలో సైతం భారీ పూజలు నిర్వహించారు..రథోత్సవం అనంతరంరాత్రికూడా భజన కార్యక్రమం జరిగింది.రథోత్సవం లో గోరువైయల నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్సై చంద్రమోహన్ ఆధ్వర్యంలో గట్టిపోలిస్ బందోబస్తు నిర్వహించారు.

## అగ్ని ప్రమాదానికి గురైన కుటుంబాన్ని ఆదుకుంటాం ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం రూరల్ (నవభూమి)**అమలాపురం మండలం సమనస బాబు నగర్ అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు . బాధితులను ప్రభుత్వపరంగా అన్ని విధాల ఆదుకుంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చియున్నారు. ఈ కార్యక్రమంలో నడింపల్లి ఉదయ బాబు , కోడూరు రామ్మూర్తి , రాజులపూడిభీముడు , లవ వర్మ , కరేళ్ల సూర్య భాస్కరం మరియు తదితరులు పాల్గొన్నారు.

## నేడే జంపాపురంలో శ్రీ బసవేశ్వరస్వామి రథోత్సవం



**కోసిగి.మార్చి9 (నవభూమి)** కోసిగి మండలం పరిధిలోని జంపాపురం గ్రామంలో వెలసిన కొలిచేవారికి కొంగు బంగారమై శ్రీ బసవేశ్వర స్వామి రథోత్సవం సోమవారంనాడు కన్నులపండుగగా జరుగనుంది.ఈ సందర్భంగా గ్రామంలో వెలసిన బసవేశ్వరస్వామి ఆలయమును రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.స్వామి వారికి సైతం ప్రత్యేక అలంకరణ చేశారు.ఉదయంనుండే గ్రామ ప్రజలే కాకుండా కర్ణాటక, తోపాటు ఇతర ప్రాంతాలనుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామి వారికి మొక్కులు తీర్చుకుంటారు.సాయంత్రం వేలాది మంది హర్షధ్వనుల మధ్య స్వామి వారి రథం ను స్వామి వారి సన్నిధి వరకు లాగి యాదస్తానంలో ఉంచుతారు.రథోత్సవానికి కూటమి నాయకులు వైసీపీ నాయకులు హాజరవుతారని సమాచారం.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ మంజునాథ్ ఆధ్వర్యంలో గట్టిపోలిస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## పోలవరం ముంపు బాధితులకు న్యాయం జరిగేవరకు

# ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి అండగా ఉంటుంది

- 1986, 2022 నాటి వరదల అనుగుణంగా ముంపు గ్రామాల రీసర్వే నిర్వహించాలి
- ముంపు గ్రామాల చివరి బాధితుడికి వరకు కూడా న్యాయం చేయాలి





**చింతూరు నవభూమి న్యూస్** :ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ఏ ఎస్ ఆర్ జిల్లా చైర్మెన్ రామారావు దొర అధ్యక్షతన చింతూరులో రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్మెన్ మొట్టడం రాజబాబు మాట్లాడుతూ... ఆదివాసి ప్రాంతాల స్వయం పాలన, సాధికారత లక్ష్యాలను నిర్దేశించుకుని ఏర్పడింది. అందులో భాగంగానే షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాలు చట్టం సాధించుకోవడం, ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్ టిఏసి ఏర్పాటు, టిఏసి కి ప్రత్యేక భవన్ మరియు దాని పరిపాలన యంత్రంగం ఏర్పాటు, ఎల్ టి ఆర్ చట్టం అమలు, ఆదివాసేతరుల వలసలను నిరోదించడం, దొంగ ఎస్టీ సర్టిఫికెట్స్ నిర్మూలన, ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చే కుట్రలను అడ్డుకోవడం, పోలవరం నిర్వాసితుల సమస్యలు మొదలైన ప్రధాన అంశలపై చర్చించడానికి ఆదివారం నాడు డివిజన్ కేంద్రమైన చింతూరులో రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం ఏర్పాటు చేశయడం జరిగింది అని స్పష్టం చేశారు.అలానే పోలవరం ప్రాజెక్టు విషయంలో ప్రధాన డిమాండ్స్ ని మీడియాకు స్పష్టం చేశారు.ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్ (టిఏసి) ఏర్పాటు చేసి, టిఏసి కి ప్రత్యేక భవన్ మరియు పరిపాలన యంత్రంగం ఏర్పాటు చేయాలి. డీఎస్సీ నోటిఫికేషన్ కు ముందు "షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాలు చట్టం" చేయాలి. టిఏసి ఏర్పాటు చేస్తేనే ఉద్యోగ నియామకాల చట్టం చేయలన్న, బోయాలను ఎస్టీ జాబితాలో కలిపే కుట్రలను అడ్డుకోవాలన్నా నిర్ణయాలు టిఏసి లోనే జరగవలసి ఉంది. కాబట్టి ముందుగా టిఏసి ని ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాం. అలాగే నిర్వాసితులకు ప్రభుత్వం ఇస్తున్న పునర్వాస ప్యాకేజీలో అనేక లొసుగులు ఉన్నా కారణంగా వాటిని తక్షణమే సరి చేయాలనీకింది డిమాండ్లు ప్రభుత్వం ముందుకు తీసుకొస్తున్నాము.నిర్వాసితులకు కేటాయించిన వ్యవసాయ భూమి ఒకచోట ఇల్లు ఒక చోట ఉండడం వలన ఆదివాసులు రెండింటిలో ఎదో ఒకటి వదులుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. కాబట్టి వ్యవసాయ భూమి ఇల్లు ఒకే చోట ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రతిపాదన సమయములో నిర్ణయించిన లెక్కల ప్రకారం పరిహారం కాకుండా, పరిహారం చెల్లించే నాటికి ఉన్న భూమి విలువ, పరిస్థితులను బట్టి పరిహారం చెల్లించాలి.ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాతనే గ్రామాలను తరలించాలి. పునరవాసం పనులు పూర్తి కాకుండా ఆదివాసులను ఆ భూముల నుండి కాళీ చేయిస్తే వారు జీవనోపదులుగా కోలపోతున్నారు. ఆ ఖాళీ చేసిన భూములను ఆదివాసేతరులు ఆక్రమిస్తున్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.నిర్వాసిత కాలనీల నిర్మాణ పనులు చాలా నాసిరకంగా జరుగుతుంది. వాటి నాణ్యత పెంచడంతోపాటు ఆయా గ్రామాలలో మౌలిక సదుపాయాలు పెంచాలి.పోలవరం నిర్మాణ దశలో నెలకొన్న గందరగోళ పరిస్థితులలో స్థానిక ఆదివాసీలు తీవ్రంగా నష్టపోతుండగా, వలస ఆదివాసేతరులు లాభపడుతున్నారు.ముంపు ప్రాంతాలలో విపరీతంగా ఆదివాసేతరుల వలసలు పెరుగుతుంది. ఈ వలసలు ఆదిమ తెగల మనుగడును దెబ్బతీస్తుంది. కాబట్టి ఈ అక్రమ వలసలను తక్షణమే ఆపాలి.ఇతర వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఇచ్చిన విధంగా పోలవరం ముంపు మండలాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలి.గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన ఎన్నికల వాగ్దానం ప్రకారం ముంపు మండలాలను కలుపుకుని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చింతూరు ప్రాంత రాష్ట్ర వైస్ చైర్మెన్ బంగారు వెంకటేశ్వర్లు, రంపచోడవరం ప్రాంత రాష్ట్ర వైస్ చైర్మెన్ తెల్లం శేఖర్, కేంద్రకమిటీ సభ్యులు మడివి నెహ్రూ, రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, , మాన్యం ప్రాంతంనుండి రాష్ట్ర సహాయ కార్యదర్శి మండల గిరిదర్ రావు, సహాయ కార్యదర్శులు మట్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు సోడె మురళి, కుంజా అనిల్, కొర్ర మల్లేష్వరరావు, సలహాదారులు గెదబారి సోంబాబు, అడ్వకెట్ ఆత్రం నవీన్, ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు, ఏ ఎస్ పి రాష్ట్ర ప్ర. కా. సోడె రాఘవయ్య, రాష్ట్ర నాయకులు సీలం కృష్ణా, ఉమ్మల దుర్గారెడ్డి, ఏ టి ఏ రాష్ట్ర నాయకులు పూసం శ్రీను, జిల్లా నాయకులు నూప అనిల్, ఏ జె ఏ సి జిల్లా నాయకులు కుంజా శ్రీను, వేటగాని మల్లయ్య, డివిజన్ చైర్మెన్ జల్లి నరేష్, సీనియర్ నాయకులు కారం సంకురక్క, పాంగి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ గోడౌన్‌లో 16 టన్నుల ఐరన్ మాయం

- మాయంపై రకరకాల కథలు ప్రచారం ఇంటి దొంగల పనేనా లేక దొంగలే దొంగలించారా?



**దెందులూరు . మార్చి 9 నవభూమి** :గృహ నిర్మాణ శాఖలో ప్రజల ఆస్తి సుమారు పది లక్షల విలువచేసే గృహ నిర్మాణ శాఖ ఐరన్ రాడ్లు ఇనుప ఉచలు చోరీకి గురయ్యాయి.దెందులూరు హౌసింగ్ గోడౌన్లో 16 టన్నుల ఐరన్ మాయమైందని గృహ నిర్మాణ శాఖ డివిజనల్ ఇంజనీర్ దెందులూరు పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి దెందులూరులో కొవ్వలి వంతునికి వెళ్లే దారిలో గృహ నిర్మాణ శాఖ గోడౌన్ ఉంది. ఆ గోడౌన్ లో సీసీ కెమెరా ఏర్పాటు చేశారు. 16 టన్నులు ఐరన్ మాయమైందని డివిజనల్ ఇంజనీర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం పని చేస్తున్న గృహ నిర్మాణ శాఖ దెందులూరు మండల గృహ నిర్మాణశాఖ అసిస్టెంట్ ఇంజనీర్ మాట్లాడుతూ తనకు ముందు చేసిన దెందులూరు మండలం గృహ నిర్మాణ శాఖ ఏఈ తనకు రికార్డులు ఇక్కడ ఉన్నటువంటి సామాగ్రి వివరాలు అందజేయలేదని డివిజనల్ ఇంజనీర్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కు తనకు ముందు అసిస్టెంట్ ఇంజనీర్ గా పని చేసిన అధికారి ఇప్పటివరకు చార్జి అప్పజెప్పలేదని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ వివరణ. ఈ విషయంపై గృహ నిర్మాణ శాఖజిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ దెందులూరు మండల ప్రత్యేక అధికారి వివరణ కోరగా గోడౌన్లో ఐరన్ మాయమైందని డివిజనల్ ఇంజనీర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారాని అన్నారు.డివిజనల్ ఇంజనీర్ వివరణ దెందులూరు హౌసింగ్ గోడౌన్ లో 16 టన్నులు ఐరన్ మాయమైందని అన్నారు.దెందులూరు ఏఈ వివరణ తనకు తన ముందు పని చేసిన అసిస్టెంట్ ఇంజనీర్ చార్జి అప్పజెప్పలేదు అందువల్ల గోడౌన్ విషయం తాను చూడటం లేదన్నారు. ఏది ఏమైనా దెందులూరు మండలానికి సంబంధించిన గృహ నిర్మాణ శాఖ ఆధీనంలో ఉన్న 16 టన్నుల ఇంటి నిర్మాణం కోసం ఉపయోగించే ఐరన్ ఊచలు చోరీ గురయ్యాయి అధికారులు ప్రభుత్వ పెద్దలు దీనికి సంబంధించిన వివరాలు బయటపెట్టి రికవరీ చేయాలని దెందులూరు మండల ప్రజలు కోరుతున్నారు.

# యువత పోరుతో ప్రభుత్వానికి హెచ్చరిక

- కూటమి పాలనలో అన్ని వర్గాలకు మోసం ◆ ఫీజు రీయింబర్స్‌మెంట్ లేదు..నిరుద్యోగ భృతీ లేదు
- జగన్ హయాంలో విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మమ మార్పులు ◆ ఈనెల 12న 'యువత పోరు'ను విజయవంతం చేద్దాం ◆ వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపు

**అనంతపురం, మార్చి 09 నవభూమి** :విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న 'యువత పోరు'ను విజయవంతం చేసి కూటమి ప్రభుత్వానికి హెచ్చరిక పంపుదామని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ యుజవన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 'యువత పోరు' సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి హాజరై దిశానిర్దేశం చేశారు. ఈనెల 12వ తేదీన నిర్వహించనున్న 'యువత పోరు' కార్యక్రమం కూటమి ప్రభుత్వానికి ఓ హెచ్చరికగా ఉండాలన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నా ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చలేదన్నారు. మరీ ముఖ్యంగా విద్యార్థులు, నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. రూ.1.30 లక్షల అప్పుల భారాన్ని ప్రజలపై మోపి ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా పూర్తిగా అమలు చేయలేదని తెలిపారు. అమ్మ ఒడి పథకాన్ని తల్లికి వందనంగా మార్చి తొలి ఏడాది ఎగనామం పెట్టారని విమర్శించారు. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.4200 చెల్లించాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. కళాశాల యాజమాన్యాలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్నాయని తెలిపారు. ఇక 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. వైఎస్ జగన్ హయాంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు శ్రీకారం చుడితే వాటిని ప్రైవేట్ పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోందన్నారు. దీనివల్ల పేద కుటుంబాలకు చెందిన పిల్లలు వైద్య విద్యను అభ్యసించే అవకాశం లేకుండా పోతుందని తెలిపారు. ఈనెల 12వ తేదీన ఉదయం 10 గంటలకు అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం వద్ద నుంచి 'యువత పోరు' ర్యాలీ ప్రారంభమై కలెక్టరేట్ వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అదే రోజు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ



దినోత్సవాన్ని కూడా జెడ్పీ కార్యాలయం వద్దే నిర్వహించనున్నట్లు చెప్పారు.కూటమి ప్రభుత్వ మెడలు వంచుదాం విద్యార్థి, యువత సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న 'యువత పోరు'ను విజయవంతం చేసి కూటమి ప్రభుత్వ మెడలు వంచుదామని వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. వైఎస్ రాజశేఖరరెడ్డి మానసపుత్రిక అయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు. వైఎస్ జగన్ 2019లో సీఎం అయ్యాక అప్పటి టీడీపీ ప్రభుత్వం పెట్టిన రూ.1790 కోట్ల బకాయిలను సైతం చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చారని తెలిపారు. చంద్రబాబు ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అటకెక్కిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల తాను వేలికి ఉంగరం పెట్టుకున్నానని, అది తన ఆరోగ్య పనితీరును ఎప్పటికప్పుడు తెలియజేస్తుందని సీఎం చంద్రబాబు చెప్పారన్నారు. అదే ఉంగరం ఇచ్చిన హామీలను అమలు చేయాలని గుర్తు చేయదా? అని ప్రశ్నించారు. నారా లోకేష్ రెడ్‌బుక్ పేరుతో వైసీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. చంద్రబాబు తొలి సంతకం డీఎస్సీపై పెట్టారని, విద్యాశాఖ మంత్రిగా లోకేష్ యువతకు ఉద్యోగాల కల్పనపై దృష్టిసారించాలని హితవు పలికారు. 9 నెలల కాలంలో ఒక్కరికీ ఉద్యోగాలు రాలేదని, కేవలం లోకేష్ మాత్రమే మంత్రి ఉద్యోగం తెచ్చుకున్నారని విమర్శించారు. కూటమిలో భాగస్వామిగా ఉన్న పవన్ కళ్యాణ్ హామీల అమలు బాధ్యతను తీసుకోవాలన్నారు. సమావేశంలో వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ పెద్దింట్లమ్మ ఉత్సవాలకు వచ్చిన అమ్మవారి ఆదాయం వివరాలు ఇలా ఉన్నాయి





**దెందులూరు మార్చి 9 నవభూమి** :రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన కొల్లేటి కోటలో కైకలూరు మండలం కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఆలయానికి వచ్చిన ఆదాయ వివరాలు కొల్లేటికోట దేవస్థానం ఏవో కూచిపూడి శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 1.ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన ఆదాయం - 16340/-,2. అంతరాలయ దర్శనం ద్వారా వచ్చిన ఆదాయం -50700/- 3.కేశఖండనశాల ద్వారా వచ్చిన ఆదాయం-2880/-,4.పెద్ద తీర్థం ద్వారా వచ్చిన ఆదాయం %- 2750/-,5చిన్న తీర్థం ద్వారా వచ్చిన ఆదాయం-4870/-,6.లడ్డు ప్రసాదం ద్వారా వచ్చిన ఆదాయం-75870/-,7.రూమ్స్ అద్దె ద్వారా వచ్చిన ఆదాయం-500/-,8.ఫొటోస్ అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయం-5050/- 9.విరాళం ద్వారా వచ్చిన ఆదాయం %- 61130/-10. ఘటం ద్వారా వచ్చిన ఆదాయం - 20/-ఈరోజు వచ్చిన మొత్తం ఆదాయము- లి2,20,110 రూపాయలు ఆదాయం వచ్చిందని దేవస్థానం ఈవో కూచిపూడి శ్రీనివాస్. కమిటీ సభ్యులు తెలిపారు.

## ఎస్ఐ హరిప్రసాద్‌పై కేసు నమోదుకు పరిగణనలోకి తీసుకున్న కోర్టు



**ఎమ్మిగనూరు, మార్చి 09 (నవభూమి)** :పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ గా పనిచేసిన కే.హరి ప్రసాద్ పై కోర్టు విచారణ నిమిత్తం కేసు పరిగణలోకి తీసుకుంది. 2017వ సంవత్సరంలో ఎమ్మి గనూరు మండల పరిధిలో వెంకటాపురం గ్రామానికి చెందిన కురువ చిన్న ఈరన్న, కురువ వీరేష్, కురువ వీర నాగుడు పై క్రైమ్ నెంబర్ : 69/2017 నమోదు చేయడం జరిగింది. ఈ కేసు తమపై అక్రమంగా బనాయించారని,అసలు నేరమే జరగకోకుండా తమపై కేసు నమోదు చేశారని అప్పట్లోనే బాధితులు పై అధికారులకు విన్నవించుకున్నా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కేసు విచారణలో ఎమ్మిగనూరు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఎస్.ఐ కే .హరి ప్రసాద్ తను నేరం జరిగిన స్థలానికి వెళ్లకుండానే నేర విచారణ చేశానని ఒప్పుకోవడం జరిగింది. దీనిపై బాధితులు ఎమ్మిగనూరు కోర్టులో %జఖీ= చీూ% : 340 /21 కేసు వేయడం జరిగింది. దీనిపై గత నెల 18 - 02 - 2025న విచారణ చేసిన కోర్టు నేరం జరిగినట్టు ప్రాథమికంగా తెలుస్తూవుంది కాబట్టి మరియు మరింత లోతైన విచారణ అవసరం అని %ూ=జ చీూ% : 1/2025 గా సెక్షన్ 211, 499,500 గా నమోదు చేసి విచారణ చేపట్టింది. ఈ కేసులో అప్పటి ఎమ్మిగనూరు,ప్రస్తుత ఆళ్లగడ్డ రూరల్ ఎస్.ఐ. అయిన హరి ప్రసాద్ పైన వెంకటాపురం కు చెందిన కురువ రంగన్న, కురువ చిన్న నరసమ్మ , వీర నాగుడు , బోయ లక్ష్మి ల పై కోర్టు విచారణకు నిర్ణయించింది. తమపై తప్పుడు కేసు బనాయించి తమను వేదనకు గురి చేసిన వారిపై విచారణ జరుపుతామని కోర్టు నిర్ణయించడంతో బాధితులు సంతోషం వ్యక్తపరిచారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం (నవభూమి)**:అమలాపురం నియోజకవర్గం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావుగ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఉప్పలగుప్తం మండలం విలసవెల్లి గ్రామం పేరాబత్తుల నాగలక్ష్మి37,028/- చెక్కును అందజేసినారు విలసవెల్లి టిడిపి సీనియర్ నాయకులు నాగిరెడ్డి సత్తిబాబు పాల్గొన్నారు.

## పట్టుదలతో ఉన్నత స్థాయికి చేరండి

**అనంతపురం-నవభూమి** మహిళలు బాగా చదువుకోవాలని, తమ పిల్లలను బాగా చదివించాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సూచించారు. కృషి, పట్టుదలతో సాధన చేసి ఎంచుకున్న రంగాలలో ఉన్నతస్థాయికి చేరాలని అన్నారు. జేఎనటీయూలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆయన ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాల్య వివాహాల నియంత్రణ, మహిళల ఆరోగ్యాన్ని కాపాడటాన్ని సవాలుగా తీసుకోవాలని అధికారులకు సూచించారు. మహిళల జోలికి వస్తే ఉపేక్షించవద్దని ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు పలుమార్లు సూచించారని, ఆ దిశగా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

నవభూమి
www.navabhoomi.in
8 | హైదరాబాద్ | గురువారం | 06 । మార్చి 2025

# ఆడాళ్లు.. మీకు జోహార్లు

**రాజానగరం-నవభూమి :** మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మన జాతికి ఎందరో నారీమణులు ఖ్యాతి తెచ్చారని, రాజకీయ, సినీ, సంగీతం, క్రీడలు ఇలా అనేక రంగాల్లో రాణిస్తున్నారని ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినో త్సవాన్ని పలుచోట్ల శనివారం ఘనంగా నిర్వ హించారు. నియోజకవర్గ కేంద్రమైన రాజానగ రంలోని రాయల్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో ఏర్పా టు చేసిన వేడుకలకు ఎమ్మెల్యే విచ్చేసి మాట్లా డారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలం టూ విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో సరైన భాగ స్వామ్యం తప్పనిసరన్నారు. సమాజంలో ఒక మ హిళను బలపరిస్తే ఆమె కుటుంబాన్ని బలపరు స్తుందని, కుటుంబం బలంగా ఉంటే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం మహి ళల అభ్యున్నతికి పాటుపడుతున్న పలువురిని నాసేన కోసం నావంతు కోఆర్డినేటర్ బత్తుల వెం కటలక్ష్మి సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మందారపు సీతారత్నం, బీజేపీ ఇన్‌చార్జి నీరుకొం డ వీరన్నచౌదరి, ఎంపీడీవో జేఏ ఝాన్సీ, ఐసీడీ ఎస్ సీడీపీవో టి.నాగమణి, తహశీల్దార్ జి.అనం తలక్ష్మి సత్యవతిదేవి తదితరులు పాల్గొన్నారు. మరో కార్యక్రమంలో కలవచర్ల పంచాయతీ పరి ధిలో పనిచేస్తున్న ప్రభుత్వ మహిళా ఉద్యోగుల ను సన్మానించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పలువురు నాయకులు పాల్గొన్నారు. షేక్ మీరా, వైస్ ప్రిన్సిపాల్ రామచంద్రన్, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.




# పేరుకుపోయిన మురుగునీటిని తొలగించండి సారూ

## ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నా పట్టించుకోరా ?

### ఇండియా కూటమి సోషల్ మీడియా నాగరాజు , ఎన్డీఏ కూటమి అద్దాల శ్రీరామ్



**కౌతాళం, మార్చి09(నవభూమి):** కౌతాళం మండలంలోని హనుమన్ నగర్ జమ్మి చెట్టు వద్ద గత నెల రోజు నుంచి డ్రైనేజీకి గరుసు మట్టి అడ్డంగా వేసి డ్రైనేజీలో నీరు ఎక్కడికి వెళ్ళకుండా చేశారని ఇండియా కూటమి సోషల్ మీడియా నాగరాజు , ఎన్డీఏ కూటమి అద్దాల శ్రీరామ్ అన్నారు. దీంతో ఆ డ్రైనేజీలో దోమలు విపరీతంగా ఉండి చుట్టుపక్కల ఉండే వారు దోమలతో నానా అవస్థలు పడుతున్నారన్నారు. మురికినీరు రోడ్డుపై ప్రవహించి రహదారిపై తిరిగే ప్రజలకు, వాహనదారులకు సమస్యగా మారిందని ప్రజలు వాపోతున్నారు.గ్రామ సర్పంచ్ డ్రెయినేజి సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ అధికారులు కూడా దీని దృష్టిలో పెట్టుకొని మురుగును ఎప్పటికప్పుడు వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేగేశన







**బాపట్ల -నవభూమి :** మండలంలోని చింతాయపాలెం గ్రామ పరిధిలో ఆర్మీ జవాన్ బొలగానీ గోపి కృష్ణ తన ఇంటి ఆవరణలో సొంత నిధులతో ఏర్పాటు చేసుకున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అవిష్కరించారు. ఈ సభకు జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు అధ్యక్షత వహించారు.భరత మాత ముద్దు బిడ్డగా సాహసానికి,వీరత్వానికి,ధైర్య సాహసాలకు మారు పేరుగా కీర్తింపబడుతూ,ఛత్రపతిగా పేరుపొందిన భారతీయ మహారాజు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని నెలకొల్పటం భావితరాలకు ముఖ్యంగా ఈ ప్రాంతంలోని విద్యార్థులకు స్ఫూర్తి దాయకం అని కొనియాడారు.మన భారతదేశ మాతృభూమిపై ఛత్రపతి శివాజీ మహారాజ్ చూపించిన మక్కువను ప్రతి భారతీయుడు ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఎంపీటీసీ తాండ్రను సూచించారు. మన ప్రాంతంలో మొదటి సారి ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని నెలకొల్పుతున్న ఆర్మీ జవాన్ బొలగాని గోపి కృష్ణకు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం తరపున అభినందనలు తెలియజేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి కర్లపాలెం మండల ఇన్చార్జి ఏపూరి భూపతిరావు,జనసేన మండల ఇన్చార్జి శ్రీకృష్ణ,సీనియర్ నాయకులు నక్కల వెంకటస్వామి,వసంత రెడ్డి,చంద్రశేఖర రెడ్డి,చింతాయపాలెం సర్పంచ్ పీత శ్రీనివాసరావు,బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషరెడ్డి,ట్రెజరర్ పువ్వాడ యల్లమంద,జాయింట్ సెక్రటరీ అశోది రామకృష్ణారెడ్డి,ముఖ్య సలహాదారులు తోట దుర్గారావు,సీనియర్ మాజీ సైనికులు సీహెచ్ వి.కృష్ణారావు,ఏమినేని చిన తిరుపతిరావు తదితురులు పాల్గొన్నారు.

# రీ వెరిఫికేషనలో కాసుల వర్షం..!

**అనంతపురం-నవభూమి :** పింఛన రీ వెరిఫికేషనతో కొందరు జేబులు నింపుకుంటున్నారు. పింఛనదారులకు గాలం వేసి తాము రీ వెరిఫికేషనలో ఇబ్బంది లేకుండా చేయిస్తామంటూ...ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ల పేరుతో వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఉమ్మడి జిల్లాకు చెందిన పింఛనదారులు రీ వెరిఫికేషన కోసం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వస్తున్నారు. సత్యసాయి జిల్లాకు చెందిన కొందరు ఉద్యోగులకు వి?ధులు కేటాయించారు. ఆ జిల్లాకు చెందిన పింఛనదారులతో రీ వెరిఫికేషన సక్సెసకు రూ.30వేల వరకు ఇస్తే పని జరుగుతుందని వసూళ్లకు పాల్పడినట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. సత్యసాయి జిల్లా డీఆర్‌డీఏ-వెలుగులో పనిచేస్తున్న ఓ ఉద్యోగిని ఇందులో కీలకంగా వ్యవహరించినట్లు చెబుతున్నారు. ఈఎనటీ విభాగంలో పనిచేసే సిబ్బంది ముగ్గురుతో పాటు సత్యసాయి జిల్లాలో పనిచేస్తున్న కొందరు ఇందులో పాలుపంచుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే తాత్కాలికంగా పింఛన రీ వెరిఫికేషనకు బ్రేక్ పడింది. ఈనెల 11 నుంచి పింఛన రీ వెరిఫికేషన తిరిగి ప్రారంభించనున్నారు.పరస్పర ఆరోపణలతో రచ్చ అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఉమ్మడి జిల్లాకు చెందిన మానసిక, ఈఎనటీ కేటగిరి పింఛనదారులు వస్తున్నారు. ఈఎనటీ, ఎంఆర్ విభాగాల్లో పనిచేస్తున్న ఆసుపత్రి సిబ్బంది పింఛనదారులకు రీ వెరిఫికేషనలో సక్సెస్ చేయిస్తా మంటూ...ఒక్కొక్కరి నుంచి రూ.20వేల నుంచి రూ.40వేల వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. సత్యసాయి జిల్లాకు చెందిన ఓ ఉద్యోగి ప్రభుత్వ ఆసుపత్రి ఈఎనటీ విభాగంలో పనిచేస్తున్న మరో ఉద్యోగి పరస్పర ఆరోపణలు చేసుకోవడంతో రచ్చకెక్కింది. ఈ విషయం డీఆర్‌డీఏ-వెలుగు ఉన్నతాధికారుల వద్దకు చేరినట్లు సమాచారం. సత్యసాయి జిల్లా డీఆర్‌డీఏలో పనిచేస్తున్న ఓ మండల స్థాయి అధికారితో ఈఎనటీలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి బేరం కుదిర్చుకున్నట్లు ఆ శాఖలో చర్చ సాగుతోంది.45,820 మందికి వైద్యపరీక్షలు అనంతపురం జిల్లాలో దివ్యాంగుల కేటగిరిలో రూ.6వేలు పింఛన తీసుకుంటున్న లబ్ధిదారుల రీ వెరిఫికేషన ప్రారంభించారు. వీరిలో 45,820 మంది ఉన్నారు. మొదటి విడతలో 7,953 మందికి నోటీసులు పంపగా...7,354 మంది రీ వెరిఫికేషనకు హాజరయ్యారు.

# టిడిపి, బిజెపి, జనసేన పార్టీల మధ్య సమన్వయ లోపం

◆ ప్రభుత్వ , ప్రైవేటు కార్యక్రమాలలో కనిపించని బిజెపి నేతలు, జనసేన నేతలు
◆ ఫ్లెక్సీలలో కనిపించని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటో

**అనంతపురం బ్యూరో మార్చి 09 నవభూమి :** ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు పూర్తి అవుతోంది. 2024లో మే నెలలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించిన విషయం అందరికీ తెలిసిందే. 2019 నుంచి 2024 వరకు వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉంది. అయితే వైసిపి ప్రభుత్వం లో టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులను కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేశారని ఎన్నో అక్రమమైన కేసులు పెట్టారని ఆ ప్రభుత్వాన్ని ఎలాగైనా గద్దె దించాలనే లక్ష్యంతో ఎన్నికలకు నాలుగు నెలల ముందు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్నప్పుడు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చంద్రబాబును పరామర్శించిన అనంతరం జైలు బయట ప్రెస్ మీట్ పెట్టి టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తన మద్దతు ఉంటుందని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ బహిరంగంగా ప్రకటించారు. 2018 సంవత్సరంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేదని ఎన్డీఏ నుంచి బయటికి వస్తున్నానని ప్రకటించారు. ఆ సమయంలో బిజెపితో పొత్తు విరమించుకున్న తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు కలహాలు ఏర్పడినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మధ్య సఖ్యత ఏర్పడడానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేశారని అందువల్ల రాష్ట్రంలో కూటమి పార్టీలు ఏకం కావడానికి పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్ర వహించినట్లు పలువురు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో 2024 సాధారణ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో రెండు నెల ముందు తెలుగుదేశం, బిజెపి, జనసేన మూడు పార్టీలు కలసి ఎన్డీఏ కూటమి గా ఏర్పడ్డాయి. రాష్ట్రంలో 175 అసెంబ్లీ స్థానాలు 25 ఎంపీ స్థానాలు ఉంటే 144 స్థానాల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థులు పోటీ చేయగా జనసేన పార్టీ నుంచి 21 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు, బిజెపి పార్టీ నుంచి పదిమంది ఎమ్మెల్యే అభ్యర్థులు బరిలో నిలిచారు. 17 స్థానాల్లో టిడిపి కూటమి ఎంపీ అభ్యర్థులు బరిలో నిలవగా 6 మంది బిజెపి నుంచి పోటీలో నిలిచారు. జన సేన నుంచి ఇద్దరూ ఎంపీ అభ్యర్థులు రెండు స్థానాల్లో పోటీలో నిలిచారు. ఈ ఎన్నికల్లో కూటమి హవా ఉండడంతో 136 మంది తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్యేలకు గెలవగా 21 మంది జనసేన పార్టీ అభ్యర్థులు, ఏడు మంది బిజెపి పార్టీ తరపున ఎమ్మెల్యేలుగా గెలిచి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రభంజనం సృష్టించింది. ఇక అనంతపురం ఉమ్మడి జిల్లా విషయానికొస్తే అనంతపురం ఉమ్మడి జిల్లాలో 14 నియోజవర్గాలు ఉంటే 14 మంది అభ్యర్థులు కూటమి ప్రభుత్వం తరపున గెలిచి ప్రభంజనం సృష్టించారు. 1983 నుంచి జరిగిన ఏ సార్వత్రిక ఎన్నికల్లో అనంతపురం జిల్లాలో అన్ని సీట్లు రాకపోగా 2024 సంవత్సరంలో మాత్రం 14 ఎమ్మెల్యే అభ్యర్థులకు 14 మంది విజయం సాధించి చరిత్ర సృష్టించారని తెలుస్తోంది. ఎంపీ స్థానాల విషయానికొస్తే రాష్ట్రంలో 25 ఎంపీ స్థానాలకు కూటమి ప్రభుత్వం 21 స్థానాలను కైవసం చేసుకోవడం జరిగింది. అందులో తెలుగుదేశం పార్టీకి 16, జనసేన పార్టీకి 2 బిజెపి పార్టీకి మూడు ఎంపీ స్థానాలు గెలవడం జరిగింది. 11 అసెంబ్లీ స్థానాలను వైసిపి పార్టీ గెల్చుకోగా 4 పార్లమెంటు స్థానాలను వైసిపి చేజిక్కించుకుంది. అనంతపురంలో రెండు ఎంపీ స్థానాలకు రెండు ఎంపీ స్థానాలను కూడా గెలుచుకొని రికార్డ్ సృష్టించింది. ఈ నేపథ్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక టిడిపి, జనసేన, బిజెపి పార్టీల మధ్య సమన్వయం లోపిస్తోందని పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రెండు నెలల పాటు వారు సఖ్యతగా ఉన్న ఆ తర్వాత నామినేటెడ్ పదవుల విషయంలో మిగతా కాంట్రాక్టుల విషయంలో వారికి దామాషా ప్రకారం పదవులు అందలేదని వారి మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ కార్యక్రమాల్లో గాని, ప్రైవేట్ కార్యక్రమాల్లో గాని బిజెపి నేతలు, జనసేన నేతలు , కార్యకర్తలు పెద్దగా కార్యక్రమాల్లో పాల్గొనడం లేదని కేవలం టిడిపి వారు మాత్రమే హంగామా ఉంటుందని వారు మాత్రమే అక్కడ ఫోకస్ అవుతున్నారని తమకు ప్రాధాన్యత లేదని అంతర్గతంగా బిజెపి నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మదన పడుతున్నట్లు సమాచారం అందుతోంది. ఇటీవల రాష్ట్రానికి ఎన్ఆర్జిఎస్ పథకం కింద గ్రామాల్లో రోడ్లు వేయడానికి 4600 కోట్ల రూపాయల నిధులు మంజూనైనట్లు ఉత్తర్వులు వచ్చాయి. అయితే 98 శాతం పనులు టిడిపి వారికే కేటాయించినట్లు విశ్వసనీయ సమాచారం. అనంతపురం ఉమ్మడి జిల్లాలో 14 నియోజకవర్గాల్లో ఉంటే 14 మంది శాసన సభ్యులు కూటమి వారు ఉంటే కొన్ని నియోజకవర్గాల్లో మాత్రమే బిజెపి, జనసేన పార్టీ కార్యకర్తల కు ఐదు శాతం పనులు అప్పగించారని మిగతా నియోజకవర్గాల్లో బిజెపి జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు పనులు ఇవ్వలేదని వారు బహిరంగంగా వాపోతున్నారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో కూటమి ప్రభుత్వంలో ఉన్న జనసేన పార్టీకి చెందిన టీ సీ వరుణ్ కు మాత్రమే అహుడా చైర్మన్ పదవి ఇచ్చారని బిజెపి పార్టీ వారికి మాత్రం నామినేటెడ్ చైర్మన్ పదవి ఇవ్వలేదని విమర్శిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ధర్మవరం నియోజకవర్గంలో బిజెపి పార్టీ తరపున సత్య కుమార్ యాదవ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలిచి విజయం సాధించి క్యాబినెట్ లో కూడా అవకాశం కల్పించారు. అయితే ఇక్కడ కూడా ఆయా పార్టీల మధ్య విభేదాలు ఉన్నట్లు సమాచారం అందుతోంది. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ల విషయంలో కూడా టిడిపి పార్టీకి ఎక్కువ అవకాశం కల్పించారని సమాచారం తెలుస్తోంది. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటోలు మాత్రమే కనిపిస్తున్నాయని కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నా బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో కనిపించలేదని పలువురు బాహాటంగా చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటోలు మాత్రం పెద్దగా కనిపిస్తాయని ఒకవేళ ప్రధానమంత్రి ఫోటో వేసిన ఆ ఫోటో మాత్రం కనీ కనబడనట్లు ఉంటుందని ఆ పార్టీలో నేతలు చర్చించుకుంటున్నారు. పార్టీ అధికారంలోకి రాకముందు మూడు పార్టీల వారు శ్రమించి కూటమి ప్రభుత్వం రావడానికి శాయశక్తుల పనిచేసినట్లు తెలుస్తోంది. అలాగే స్టోర్ డీలర్ల విషయంలో, ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగాల విషయంలో 98% తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తులకే ప్రాధాన్యత ఇస్తున్నారని తమకు గుర్తింపు ఇవ్వలేదని ఆవేదనకు గురవుతున్నట్లు సమాచారం అందుతుంది. ఇప్పటికైనా మూడు పార్టీల నేతల అధినేతలు కలసి క్షేత్రస్థాయిలో జరుగుతున్న అవకతవకలను గుర్తించి మూడు పార్టీల కార్యకర్తలను సమన్వయం చేసి అందరూ ఐక్యమత్యంగా ఉండడానికి కూటమిలో భాగస్వాములైన బిజెపి, జనసేన పార్టీల కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వాలని లేనిపక్షంలో కూటమి ప్రభుత్వంలో ఆయా పార్టీల మధ్య విభేదాలు తీవ్ర తరం అవుతాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# యువత పోరు'కు సమాయత్తం కండి

◆ 12న అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం నుంచి ర్యాలీ ◆ విద్యార్థులు, తల్లిదండ్రులు, యువతను భాగస్వామ్యం చేద్దాం
◆ వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ◆ శింగనమలలో వైసీపీ నాయకులతో సన్నాహక సమావేశం





**శింగనమల, మార్చి 09 : నవభూమి :** విద్యార్థి, యువత సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈనెల 12వ తేదీన అనంతపురంలో 'యువత పోరు' నిర్వహించనున్నట్లు వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ తెలిపారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగ యువతను భాగస్వాముల్ని చేసుకుని పోరుకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఆదివారం శింగనమలలో వైసీపీ నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. పేదలకు విద్యను దూరం చేయాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు దిక్కులేదని.. విద్యా దీవెన, వసతి దీవెన, తల్లికి వందనం పథకాలు మాయం చేశారని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి మోసం చేశారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో యువకులు, నిరుద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల చేయని కారణంగా విద్యార్థులు చదువులకు దూరమైపోతున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను మోసం చేశారన్నారు. ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నిస్తూ చేపట్టే 'యువత పోరు'ను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, వైసీపీ నేతలు మహేష్‌రెడ్డి, రాజారెడ్డి, సాయిరెడ్డి, శింగనమల సర్పంచ్ నవీన్, నార్పల మండలం సిద్దరాచర్ల సర్పంచ్ సాకే రామాంజినేయులు, నాయనవారిపల్లి సర్పంచ్ రంగస్వామి, గాండ్ల కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నరసయ్య, సోషల్ మీడియా తాలూకా అధ్యక్షుడు గంగాధర్, వైసీపీ నాయకులు ఉల్లికల్లు నారాయణస్వామి, పెరవలి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పశువుల దొంగలు అరెస్ట్: నిందితులకు రిమాండ్



**బాపట్ల - నవభూమి :** మండలంలోని చింతాయపాలెం గ్రామంలో ఈ నెల 3వ తేదీన జరిగిన పశువుల దొంగతనం కేసును కర్లపాలెం ఎస్సై రవీంద్ర చేదించారు.ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన చోరీ వివరాలను వెల్లడిరచారు. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంకి చెందిన బైరబోయిన వెంకటేశ్వర్లు,అంబటి అనిల్,సాయిచంద్ అనే వ్యక్తులు నాలుగో తేదీన తెల్లవారుజామున నాలుగు గంటలకు కర్లపాలెం మండలం చింతాయపాలెం గ్రామంలో కాగిత ముక్కంటికి చెందిన మూడు గేదలు,వాటి దూడలను ఒక టాటా ఏసీ వాహనంలో ఎక్కించుకుని వాటిని ఎర్రగొండపాలెం పరిసరాల్లో ఉంచారు.ఫిర్యాది కాగిత ముకంటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ ప్రారంభించిన కర్లపాలెం ఎస్సై రవీంద్ర బాపట్ల ఎస్పీ,డిఎస్పీ,రూరల్ సీఐ హరికృష్ణ పర్యవేక్షణలో సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను ఈనెల 9వ తేదీన ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం గ్రామంలో అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి చోరీకి గురైన మూడు గేదలు వాటి దూడలు చోరీకి ఉపయోగించిన ఒక గ్లామర్ బైక్ ఒక టాటా ఏసీ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.అనంతరం వారిని ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం నిర్వహించి చోరీ వివరాలను తెలిపారు.ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు ఎస్సై రవీంద్ర వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డిఎస్పి కేసు విచారణ అధికారి ఎస్సై రవీంద్రను ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం ఎస్సై రవీంద్ర మాట్లాడుతూ ఈ కేసు దర్యాప్తులో జిల్లా ఎస్పీ తుషార్ డూడి,బాపట్ల డిఎస్పి రామాంజనేయులు,రూరల్ సీఐ హరికృష్ణ సూచనలు పాటిస్తూ ఎప్పటికప్పుడు కేసు వివరాలను వారికి తెలియజేస్తూ ఎంతో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి చోరీకి గురైన గేదెలను వాటి దూడలను చోరీకి ఉపయోగించిన వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

# కొత్తపేటలో యోగా పోటీలు



**కొత్తపేట మార్చి9 నవ భూమి:** మండల ప్రజా పరిషత్ ఆవరణలోని శ్రీకృష్ణదేవరాయల వేదికలో ఆదివారం యోగా పోటీలు నిర్వహించారు ఈ పోటీల్లో తూర్పుగోదావరి, కాకినాడ,కోనసీమ జిల్లాల నుంచి సుమారు 100 మంది యోగా అభ్యాసకులు పాల్గొన్నారు. వీరిలో ప్రధమ, ద్వితీయ తృతీయ స్థానం సాధించిన విజేతలకు మెడళ్ళు, సర్టిఫికెట్లు అందజేశారు యోగాసనాల్లో ప్రతిభావంతులను త్వరలో అమలాపురంలో జరిగే రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా యోగా శ్రీనివాస్ మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. చదువుకునే పిల్లలు ప్రతిరోజు యోగా చేస్తే జ్ఞాపకశక్తి వృద్ధి అవుతుందని,చదువు మీద ఏకాగ్రత పెరుగుతుందని, పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించవచ్చు అని అన్నారు. యోగా జడ్జి పుత్సా కృష్ణ కామేశ్వర్ ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.గోటేటి గంగాధరరావుమారిశెట్టి సత్యనారాయణ ,నల్ల గోపిసురవరపు సత్యనారాయణ మూర్తి ,అవిడి సాయి శశి స్కూల్,శ్రీ స్వామి వివేకానంద యోగా ఆశ్రమం హనుమాన్ వ్యాయామ కళాశాలగురువు జిమ్ యోగా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదవాలి..ఉన్నతస్థాయికి ఎదగాలి

### శ్రీ సాయి సరస్వతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ సాయి

### శ్రీ సాయి సరస్వతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా గ్రాడ్యుయేషన్‌డే







**నెల్లూరు,మర్చి 9,(నవభూమి)::** సమయం చాలా విలువైందని.. సమయాన్ని వృధా చేయకుండా ప్రతి విద్యార్థి కష్టపడి చదివి.. ఉన్నత స్థాయికి ఎదగాలని శ్రీ సాయి సరస్వతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ సాయి పేర్కొన్నారు.నెల్లూరు నగరంలోని శనివారం సాయంత్రం టౌన్ హాల్లో శ్రీ సాయి సరస్వతి ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రైమరీ నుంచి ఐదో తరగతి చదువుతున్న పలు విద్యార్థులకు మెడల్ తో పాటు గ్రాడ్యుయేషన్ పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు వేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# జంపెనలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

### వాసవి జోన్ చైర్ పర్సన్స్ సందర్శన పలువురు మహిళలకు సత్కారం





**మాడుగుల మార్చి 9 నవభూమి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మాడుగుల మండలం జంపెన గ్రామంలో కింతలి గాదిరాయి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ జోన్ చైర్మన్ పుట్టా మాధవి, రీజియన్ చైర్ పర్సన్ పుట్టా నానాజీ కార్యక్రమాలు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మహిళా దినోత్సవ విశిష్టతను వివరిస్తూ మహిళా దినోత్సవం రోజునే కాకుండా మిగిలిన రోజుల్లో కూడా మహిళలు ముందుకు వచ్చి వివిధ సేవ సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా వారిని సత్కరించారు.వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆలయ కమిటీ అధ్యక్షుడు మేడిశెట్టి అర్జున రావు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వివిధ శాఖల్లో పని చేస్తున్న మహిళ ప్రభుత్వ ఉద్యోగులైన అనపగడ్డి అనిత, కే లక్ష్మి, పి రూప, కే అశ్వినీలను ఘనంగా సత్కరించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో చీడికాడ జోన్ చైర్మన్ శ్రీనాదు అప్పారావు, వాసవి క్లబ్ జిల్లా అధికారులు శ్రీనాథ్ కన్నయ్య శెట్టి, అనపగడ్డి హరినాథ్ బాబా, నాచు గున్నయ్య శెట్టి, క్లబ్ ప్రతినిధులు రావాలా సతీష్, పుట్టా ప్రకాష్ , పుట్టా కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



కాకినాడ-నవభూమి మహిళలు పారిశ్రామిక, వ్యాపారవేత్తలుగా ఎద గాలని, మహిళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర మున్సిపల్‌శాఖ మం త్రి పి.నారాయణ తెలిపారు. అంతర్జాతీయ

# మహిళలు.. పారిశ్రామిక, వ్యాపారవేత్తలుగా ఎదగాలి

మహిళా దినోత్సవం సందర్భంగా కాకినాడ రాజాట్యాంక్ ప్రాంగణంలోని కళాక్షేత్రంలో జిల్లా మహిళాభివృద్ధి, శిశుసంక్షేమశాఖ, డీఆర్‌డీఏ మెప్మా శాఖల సంయుక్త ఆధ్వ ర్యంలో జిల్లాస్థాయి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.'పురుషులతో సమానంగా అవకాశాలు'జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి పి.నారాయణ హాజరై మాట్లాడారు. మహిళల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, మహిళలకు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా అవకాశాలు ఇచ్చి సాధికారిత కల్పి స్తోందని అన్నారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వ హయాంలో మహిళలు చిన్న చిన్న వృత్తులు చేయడం కాదని, గౌరవమైన వ్యాపారవేత్తలుగా ఎదగాలనే ఉద్దేశంతో ఇసుక రీచ్‌ల నిర్వహణను మహిళలకు అప్పగించి వారికి 25శాతం ఆదాయాన్ని ఇచ్చేలా ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ప్రజలకు ఎన్డీఏ కూ టమి చేసిన వాగ్ధానాలను నెమ్మదిగా నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని త్వరలో కల్పిస్తోస్తామన్నారు. డీఆర్‌డీఏ ద్వారా ఈ ఏడాది బ్యాంకు లింకేజీ ప్రోగ్రాం ద్వారా 558 మహిళా స్వయం సహాయక బృందాలకు రూ.వంద కోట్ల మేర కల్పించామన్నారు.

## రాతిదూలం లాగుడు పోటీలు



**రాప్తాడు-నవభూమి** మండలంలోని అయ్యవారిపల్లిలో ఎర్రితాతస్వామి పరుష సందర్భంగా శనివారం నిర్వహించిన రాతిదూలం లాగుడు పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఆలయం వద్ద నిర్వహించిన పోటీలకు పలు ప్రాంతాల నుంచి వృషభాలు హాజరయ్యాయి. ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామానికి చెందిన రైతు చెన్నప్ప వృషభాలు మొదటి బహుమతి రూ. 25 వేలు గెలుపొందాయి. శ్రీసత్యసాయి జిల్లా కనగానపల్లి మండలం మద్దెల చెరువుకు చెందిన రైతు కొండయ్య వృషభాలు రెండో బహుమతి రూ. 20 వేలు గెలుపొందాయి. బహుమతులను టీడీపీ మండల కన్వీనర్ కొండప్ప, రాప్తాడు సీఐ శ్రీహర్ష చేతుల మీదుగా అందజేశారు. పరుష సందర్భంగా ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఎర్రితాతస్వామిని దర్శించుకుని రాతి దూలం పోటీలను ఆసక్తిగా తిలకించారు.

## సైకో ప్రకాష్‌రెడ్డీ... నోటికొచ్చినట్టు మాట్లాడితే ఎలా..?



**అనంతపురం-నవభూమి:** సైకో ప్రకాష్‌రెడ్డీ.. అధికారంలో ఉన్నప్పుడు పేరూరు ప్రాజెక్టుకు నీరు ఇచ్చే పనులు చేయకుం డా ఇప్పుడు నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఎలా..? అని ఎమ్మెల్యే పరిటాల సునీత మండిపడ్డారు. శనివారం అనంతపురం నగరంలోని ఆమె క్యాంప్ కార్యాలయంలో రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలకు చెందిన 30 మందికి రూ.33.32 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పరిటాల సునీత అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ... పేదలకు కష్టం ఉందంటే, క్షణం కూడా ఆలోచించకుండా సీఎం చంద్రబాబు సాయం చేస్తున్నారన్నారు. రేషనకార్డులు, కొత్త పింఛన్ల ఇప్పించాలని ప్రజలు కోరుతున్నారని, ఈ విషయంపై సంబంధిత మంత్రిని కలిశామన్నా రు. త్వరలోనే కొత్తవి అందిస్తామన్నారు. ఇదే క్రమంలో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆమె ఘాటుగా స్పందించారు.నోరు ఉందని, చేతిలో సెల్ ఫోన ఉందని ఏదిబడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. గత ఐదేళ్లల్లో పేరూరు ప్రాజెక్టును అటకెక్కించారన్నారు. వర్షపు నీటితో నిండిన ప్రాజెక్టు గేట్లను అవగాహనరాహిత్యంతో ఎత్తి, వాటిని విరగొట్టి మొత్తం నీటిని ఏటిపాలు చేశావన్నారు. అటువంటి నీవా ఈ రోజు నీతి వాఖ్యాలు వల్లించేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా దినోత్సవం రోజు... ఒక మహిళగా చెబుతున్నాను... పేరూరు ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేయిం చి, ప్రాజెక్టుకు నీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని స్పష్టం చేశారు. పేదలకు ఇళ్లు నిర్మిస్తామంటూ రాక్రీట్ సంస్థ పేరుతో దో పిడీ చేసింది నిజం కాదా అని నిలదీశారు. సొంతింటి కల నెలవేర్చుకోవలని ఎదురుచూస్తున్న పేదలను మోసం చేశారన్నారు. తాము ఇళ్లు లేని ప్రతి నిరుపేదకు కచ్చితంగా ఇళ్లు మంజూరు చేసి తీరుతామన్నారు. ప్రకాష్‌రెడి అవినీతి లెక్కలు కూడా త్వరలోనే తేలుతాయని ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టం చేశారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**శింగనమల-నవభూమి:** :అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహిం చారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలతో పాటు వివిధ రాజకీయపార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అలాగే వివిధ రంగాల్లో రాణించిన మహిళలను సన్మానించారు. మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. మహిళాశక్తి గొప్ప తనం, మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాల్సిన ఆవస్యకత గురించి ఆయా కార్యక్రమాల్లో వక్తలు ప్రసంగించారు. మండలకేంద్రాల్లోనూ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు.టీడిపీతోనే మహిళల ఆర్థికాభివృది : ఎమ్మెల్యే శ్రావణిశ్రీ టీడీపీ కూటమి ప్రభుత్వంలోనే మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించగలరని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అనంతపురం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళలు, మహిళా ఉపాధ్యాయుల తో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, టీడీపీ నాయకురాలు బండారు లీలావతి కేక్ కట్ చేసి మహిళలకు శుభాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మా ట్లాడుతూ మహిళల అభివృద్ధికి బాటలు వేసింది టీడీపీనే అన్నారు. పొదుపు సంఘాలతోనే మహిళల అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అమ్మలదిన్నె షాలినిదొర, ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.



### ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చే దిశగా

# కూటమి ప్రభుత్వం పాలన సాగుతుంది

◆ రాష్ట్ర దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి





**నెల్లూరు,మార్చి 9,(నవభూమి):** పేదల సంక్షేమం కోసం అనునిత్యం కష్టపడుతూ.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని రాష్ట్ర దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని 27మంది పేద లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను మంత్రి ఆనం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలకు ఎటువంటి కష్టం రాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం వివిధ రకాల సంక్షేమాన్ని అందిస్తుందన్నారు.గత ప్రభుత్వం మిగిల్చిన అప్పులను చెల్లిస్తూనే.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ప్రభుత్వం ప్రయాణిస్తుందన్నారు.ఇప్పటికే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను నాలుగు వేలకు పెంచడం, మహిళలకు ఉచితంగా మూడు సిలిండర్లు అందించడం జరిగిందన్నారు.అదేవిధంగా గత ప్రభుత్వం కేంద్ర ఆర్థిక సంఘ నిధులను పంచాయతీలకు అందించకుండా పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిన దశ నుండి 15వ ఆర్థిక సంఘ నిధులను నేరుగా పంచాయతీలకు పంపినటువంటి గొప్ప ప్రభుత్వం తమదన్నారు. అదేవిధంగా తల్లికి వందనం పథకం కింద బడికెళ్లే ప్రతి బిడ్డకు 15వేల చొప్పున కుటుంబంలోని అందరు బిడ్డలకు అందిస్తామన్నారు. ఇందులో ఎటువంటి సందేహం లేదని తెలిపారు. అలాగే రైతాంగానికి అన్నదాత సుఖీభవ పేరుతో 20 వేల రూపాయలను మూడు విడతలుగా అందిస్తామన్నారు. అప్పులకుప్పగా మారిన రాష్ట్రాన్ని ఆర్థికంగా గాడిన పెడుతూ, ఒక్కొక్క హామీని క్రమంగా నెరవేరుస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి కేంద్ర ఆర్థిక మంత్రుల సహాయ సహకారాలతో పోలవరాన్ని పూర్తి చేస్తామన్నారు.అలాగే త్వరలోనే రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనులు మొదలై రాజధాని పరిసర ప్రాంతాలు కళకళలాడే రోజులు వస్తున్నాయన్నారు.అదేవిధంగా శాసనసభకు గౌరవమివ్వని,ప్రజాతీర్పుకు తిలోదకాలిస్తూ, ప్రజాస్వామ్య విలువలకు పాతర వేసిన ప్రతిపక్షంను ప్రజలు శాశ్వతంగా బహిష్కరిస్తారన్నారు.శాసనసభకు హాజరుకాకుండా పత్రికా సమావేశాల ద్వారా ప్రశ్నిస్తూ,శాసనసభ ద్వారా సమాధానం చెప్పమని కోరడం విడ్డూరమన్నారు.ఇది ప్రజల తీర్పును అవహేళన చేయడమేనన్నారు. ఈ విధమైన వింత పోకడలను,అప్రజాస్వామ్య విధానాలను విడనాడాలని ప్రతిపక్షానికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజవర్గ వివిధ స్థాయిల నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ పాలనలో క్షేత్రస్థాయిలో విద్యా వ్యవస్థ బలోపేతం

◆ రేపల్లేలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి అనగాని సత్యప్రసాద్

◆ ఒక్క క్లాసుకు తప్పనిసరిగా ఒక టీచర్







**బాపట్ల - నవభూమి:** రేపల్లేలో రూ.8 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాలను రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూలు ప్రాంతాల్లో విద్యా వ్యాప్తికి ప్రభుత్వ కళాశాలలు అవసరమన్నారు. ఈ పాలిటెక్నిక్ కళాశాలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. అవసరమైతే సీఎస్ ఆర్ నిధులు తీసుకొచ్చి పాలిటెక్నిక్ కళాశాలను అభివృద్ధి చేస్తామన్నారు. విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ క్షేత్రస్థాయి నుండి విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నారన్నారు. ప్రతి క్లాసుకు ఒక టీచర్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇంటర్ విద్యార్థులకు సైతం మధ్యాహ్నం భోజన పథకం అమలు చేస్తున్నారన్నారు. టీచర్లు, విద్యార్థుల తల్లితండ్రుల మధ్య సమన్వయం కోసం పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం బుక్స్, బట్టలు, షూస్, బ్యాగులు అన్నీ ఉచితంగా అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. జీవితంలో కీలక దశలో ఉన్న పాలిటెక్నిట్ విద్యార్థులు ఇప్పుడే తమ జీవితానికంటూ లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలన్నారు. లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ విద్యా రంగానికి సీఎం చంద్రబాబు అవసరమైన నిధులను కేటాయిస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.

# నా కష్టానికి తగిన.. ఫలితం లభించింది

◆ నెల్లూరులో జానపద నృత్య ప్రదర్శనను సహకరించిన ఉన్నతాధికారులందరికీ ధన్యవాదాలు

◆ సినీ డాన్స్ మాస్టర్,డాక్టర్ పున్నూరు నారాయణమూర్తి ◆ నెల్లూరులో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ జానపద నృత్య ప్రదర్శన

◆ జానపద నృత్య ప్రదర్శనలో ఒకే వేదికలో పాల్గొన్న 2500 మంది విద్యార్థులు









**నెల్లూరు,మర్చి 9,(నవభూమి):** :నెల్లూరులో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ జానపద నృత్య ప్రదర్శన నిర్వహించాలని.. ఎంతో కష్టపడ్డానని.. తను పడిన కష్టానికి.. పలు మెడల్స్,రికార్డ్స్ అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని సినీ డాన్స్ మాస్టర్,డాక్టర్ పున్నూరు నారాయణమూర్తి పేర్కొన్నారు.ఏజీ డెవలపర్స్ స్టార్ సిటీ అధినేత సిహెచ్ గీతాంజలి ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని సుబ్బారెడ్డి స్టేడియంలో ఒకే వేదికలో 2500 మంది విద్యార్థులతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ జానపద నృత్య ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు.ఐదు రకాల మెడల్స్,రికార్డ్ లను పలువురు ప్రముఖుల చేత సినీ డాన్స్ మాస్టర్, డాక్టర్ పున్నూరు నారాయణమూర్తి అందుకున్నారు.చిన్నారులు చేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా సినీ డాన్స్ మాస్టర్,డాక్టర్ పున్నూరు నారాయణమూర్తి మాట్లాడుతూ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కోసం నెల్లూరు నగరంలోని సుబ్బారెడ్డి స్టేడియంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 2500 మంది విద్యార్థులతో ఒకే వేదికలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ జానపద నృత్య ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామన్నారు. ఈ ప్రదర్శనలో ఐదు రకాల మెడల్స్,రికార్డులను అందుకోవడం జరిగిందన్నారు. తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ఈ మెడల్స్ లను,రికార్డులను అంకితం చేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కి, ఉన్నత అధికారులు అందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏజీ డెవలపర్స్ అధినేత అక్క రాజు నరసింహారావు,ఆర్ ఎస్ ఎస్టేట్స్,డెవలపర్స్ అధినేత పొట్టి పాలెం సురేంద్ర,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## జాబితాలో అభ్యంతరాలు తొలగించండి



**అనంతపురం-నవభూమి** టీచర్ల సీనియారిటీ జాబితాలో అభ్యంతరాలు తొలగించాలని యూటీఎఫ్ నాయకులు కోరారు. ఆ సంఘం నాయకులు శనివారం సైన్స సెంటర్ లో డీఈఓను కలిశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గోవిందరాజు, ప్రధానకార్యదర్శి లింగమయ్య, ఇతర నేతలు మాట్లాడుతూ...జాబితాల్లో కొందరు టీచర్ల పేరు కనిపించడంలేదన్నారు. టిస్ డేటాకు భిన్నంగా లిస్టులో వివరాలు ఉన్నాయ న్నారు. సీనియారిటీలో వ్యత్యాసాలు ఉన్నాయన్నారు. చాలా మంది సీనియ ర్ల కంటే జూనియర్లు ముందు వరుసలో ఉన్నారని తెలిపారు. టీచర్ల హాల్ టికెట్లు, మార్కులు, ర్యాంకులు, రోస్టర్ తదితర వివరాలు తెలియకపోవడం వల్లే ఇలాంటి తప్పులు ఎక్కువ జరిగి ఉంటాయన్నారు. తప్పులు సవరించాలని కోరారు. ఈ మేరకు డీఈఓకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఆసంఘం నాయకులు రమణయ్య, చంద్రమోహన, నాగేంద్ర, ఆదిశేషయ్య, పవనకుమార్ తదితరులు పాల్గొన్నారు.ఎస్‌ఎల్‌టీఏ నేతల వినతి : తెలుగు, హిందీ, కన్నడ, ఉర్దూ, సంస్కృతం టీచర్ల సీనియారిటీ జాబితాలో పొరపాట్లు ఉన్నాయని ఎస్‌ఎల్‌టీఏ, ఆపస్ నాయకులు డీఈఓకు తెలిపారు. ఈ మేరకు డీఈఓకు వినతిపత్రం అందిం చారు. కార్యక్రమంలో ఎస్‌ఎల్‌టీఏ జిల్లా అధ్యక్షుడు ఆదిశేషయ్య, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, తులసీదాస్, సాయిప్రసాద్, ఆపస్ నాయకులు రాజేంద్రప్రసాద్, ఎర్రిస్వామి, వరదరాజులు తదితరులు పాల్గొన్నారు. డీడీఓలకు ఎడిట్ అవకాశం ఇవ్వాలి ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలో అనేక పొరపాట్లు ఉన్నాయని, చాలా గందరగోళం ఉందని, మరోసారి డీడీఓలకు ఎడిట్ ఆప్షన ఇవ్వాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు శివయ్య, ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 1994 నుంచి ఇప్పటి వరకూ జరిగిన డీఎస్సీల వారీగా ర్యాంకులు, రోస్టర్ మెరిట్ లిస్టుల ను డీఈఓ వెబ్‌సైట్‌లో ఉంచాలన్నారు. టీచర్లు అనంతపురానికి వచ్చి తప్పు ల సవరణకు వినతులు ఇవ్వడం ఇబ్బందిగా మారిందన్నారు. వినతులు ఇవ్వడానికి సత్యసాయి జిల్లాలోనూ కౌంటర్లు ఏర్పాటుచేయాలని కోరారు.

## రేషన కోసం ఎదురుచూపులు..!

**గాండ్లపెంట-నవభూమి:** పేదలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రేషన ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఇంతవరకు అందలేదని మండలంలోని తుమ్మలబైలు పెద్దతండా గ్రామస్థులు వాపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతినెలా ఉచితంగా ఇచ్చే రేషన వేలిముద్రలు వేయించుకుని, తరువాత ఇస్తామని డీలర్లు చెప్పారని అంటున్నారు. డీలర్లపై నమ్మకంతో గ్రామంలోని 180 కుటుంబాల వారు వేలిముద్రలు వేశారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తిన్నట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కేంద్రం ప్రతి పేదవాడి ఇంటికి రేషన అందిచాలన్నది లక్ష్యం. అయితే తుమ్మలబైలు పెద్దతండాలో ఇందుకు విరుద్ధంగా జరుగుతోంది. రేషన ఎప్పుడిస్తారా అని తండావాసులు ఎదురుచూస్తున్నారు.బియ్యం ఎప్పుడిస్తారో?: ప్రభుత్వం పంపిణీ చేసే బియ్యం ఎప్పుడొస్తాయా అని తుమ్మలబైలు పెద్దతండా వాసులు ఎదురుచేస్తున్నారు. తండాలో సర్వర్ పనిచేయడంలేదు. ఒకచోటచేరి అందిరితో వేలిముద్రలు వేయించుకుంటారు. ఫిబ్రవరి నెలలోకూడా ఈతంతు కొనసాగింది. అలాగే గతంలో లాగానే ఇంటింటికి బియ్యం ఇస్తారన్న నమ్మకంతో వేలిముద్రలు వేసినట్లు తండావాసులంటున్నారు. ఫిబ్రవరి నెలంతా రేషన ఇవ్వలేదు. మార్చిలోకూడా ఇస్తామని చెబుతున్నారేకానీ, ఇంతవరకు పంపిణీచేయలేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సక్రమంగా బియ్యం అందించాలని తండావాసులు కోరుతున్నారు.ఆగని అవకతవకలు: తుమ్మలబైలు పెద్దతండాలో రేషన బియ్యం పంపిణీలో అవతకవలు జరుగుతున్నాయని తండావాసులు విమర్శిస్తున్నారు. గత వైసీపీ పాలనలో 2024జనవరిలో అప్పటి డీలర్ బియ్యం పంపిణీ చేయకుండా వేలిముద్రలు వేయించుకున్నారని ఏకంగా కలెక్టర్‌కే ఫిర్యాదు చేశారు. గతంలో ఆ డీలర్‌ను తొలగించి, రెవెన్యూ అధికారులో బియ్యం పంపిణీ చేశారు. ఆ తంతు ఇప్పుడుకూడా కొనసాగుతుందా అన్న సందేహాలు తండావాసులు వ్యక్తం చేస్తున్నారు. ఈయేడాది ఫిబ్రవరి, మార్చినెలల్లో ఇప్పటివరకు రేషన బియ్యం అందించకుండా వేలిముద్రలు వేయించుకుని మిన్నకుండిపోయారంటున్నారు. డీలర్ చేతివాటం ప్రదర్శించారా లేదా పక్కదారి పట్టాయా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా సివిల్ సప్లై అధికారులు పట్టించుకోక పోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్పీకి ఆత్మీయ సత్కారం

**పుట్టపర్తి-నవభూమి:** విధినిర్వహణలో వెన్నంటి ఉండి ప్రోత్సహిస్తూ తమను ముందుకు నడిపిస్తున్న ఎస్పీ రత్నను పోలీసు అధికారులు, మహిళాసిబ్బంది ఘనంగా సన్మానించారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత స్వాన్ని పురస్కరించుకుని పోలీసు అధికారులు, సిబ్బంది ఎస్పీని శాలువాతో సత క్రరించి మెమెంటోను అందచేశారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తమను ప్రోత్సహించి ముందుకు నడిపిస్తున్న ఎస్పీకి వారు కృతజ్ఞతలు తెలిపారు. వారంరోజులుగా జిల్లావ్యాప్తంగా జరిగిన మహిళా సాధికారత వారోత్సవాలను విజయవంతం చేయడంలో కృషి చేసిన డీఎస్పీలు విజయ్‌కుమార్, ఆదినారాయణ, శ్రీనివాసులు, స్పెషల్‌బ్రాంచ సీఐ బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, ఆర్‌ఐలు వలి, మహేష్, సీఐలు సునీత, సురేష్, ఇందిర, ఆర్‌ఎసఐలు వీరన్న, ప్రదీపసింగ్, వెంకటేశ్వర్లును ప్రత్యేకంగా అభినందించి శాలువా మెమెంటోలతో సన్మానించారు.

